క్లుప్తంగా

మహిళకు పీఆర్కే ఆర్థికసాయం



మాచర్ల: పట్టణంలోని 29వ వార్డుకు చెందిన మహిళ షేక్ నైమా అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకొని అప్పటికప్పుడే రూ. 20వేల ఆర్థిక సాయం అందజేసి భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఏరకం సాయం కావాలన్నా తప్పక అందిస్తానని భరోసా ఇచ్చారు.

చెడుపై మంచి విజయమే దసరా



గురజాల: మండలంలోని మాడుగల గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెడుపై మంచి ఎప్పుడు గెలుస్తుందని చెప్పేందుకే దసరా పర్వదినమన్నారు. ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం అందరికీ శుభాకాంక్షలను తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), పల్నాడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గాంధి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోలు వీరారెడ్డి, కె.అంద్రయ్యతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ మాచర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా బూడిద శ్రీను



మాచర్ల: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మాచర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా మాజీ ఎంపీపీ మంగమ్మ కుమారుడు బూడిద శ్రీనివాసరావును నియమిస్తూ ఉత్తర్వులను ఇచ్చినట్లు పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఆయన బూడిద శ్రీనివాసరావుకు ఉత్తర్వులు అందించి మాట్లాడారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉందని, రాబోయే రోజుల్లోనూ అనేక మంది యువజన నాయకులకు ఇటువంటి పదవులు దక్కుతాయన్నారు. ఈ సందర్భంగా బూడిద శ్రీనివాసరావును పలువురు అభినందించి సత్కరించారు.

జీఎస్టీ 2.0తో ధరలు తగ్గుముఖం



పిడుగురాళ్ల: జీఎస్టీ 2.0తో అన్నిరకాల వస్తువుల ధరలు తగ్గాయని పిడుగురాళ్ల జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పి.నారాయణ శాస్త్రి తెలిపారు. పట్టణంలోని లైమ్ అసిసోయేషన్ భవనంలో శుక్రవారం వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో వ్యాపారులకు జీఎస్‌టీ తగ్గుదలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆడిటర్లు, అకౌంట్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, పలువురు వ్యాపారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కారెంపూడి: మండలంలోని గాదెవారిపల్లె, కారెంపూడి విద్యుత్తు సబ్ స్టేషన్ల పరిధితో పాటు దాచేపల్లి రూరల్ పెదగార్లపాడు విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని గురజాల సబ్ డివిజన్ డీఈ పి.ఆనందరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏపీఎన్‌జీఓ ఎన్నికల అధికారిగా వెంకటేశ్వరరావు

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల యూనిట్ ఏపీఎన్‌జీ అసోయేషన్ ఎన్నికల అధికారిగా బి.వెంకటేశ్వరరావును నియమించినట్లు పిడుగురాళ్ల యూనిట్ అధ్యక్షుడు దామర్ల పట్టాభి శుక్రవారం తెలిపారు. పిడుగురాళ్ల యూనిట్ పరిధిలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం మండలాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల ఏపీఎన్‌జీ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావటంతో ఎన్నికల అధికారిని నియమించటం జరిగిందన్నారు. అక్టోబర్ 16వ తేదీన నామినేషన్లు స్వీకరించటం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గత సభ్యులు పాల్గొనాలని కోరారు. పిడుగురాళ్ల కార్యదర్శి ఈవీ అప్పారావు, జాయింట్ సెక్రటరీ ఎం.శ్రీనివాసులు, పి.జయపాల్, ఎ.బ్రహ్మతేజ, సీహెచ్ రత్తయ్య, అసోసియేషన్ సహ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గతమెంతో ఘనం.. నేడు అధ్వానం

- ర్యాంకింగ్‌లో చతికిల పడిన పిడుగురాళ్ల
- రాష్ట్రస్థాయిలో 110వ స్థానానికి దిగజారిన వైనం
- వైఎస్సార్ సీపీ హయాంలో టాప్–10లో చోటు
- పారిశుద్ధ్యం అధ్వానం.. రోడ్లు, డ్రెయిన్లు దారుణం
- నరకయాతన పడుతున్న పట్టణవాసులు



వర్షపు నీరు నిలిచి, అధ్వానంగా పట్టణ రహదారులు



రోడ్లపైనే వ్యర్థాలు

పిడుగురాళ్ల: పారిశుద్ధ్యం, మానవాభివృద్ధికి రాష్ట్రంలోని పట్టణాలకు ప్రకటించే ర్యాంకింగ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో టాప్–10లో నిలిచిన పిడుగురాళ్ల మున్సిపాలిటీ నేడు అధమ స్థానానికి చేరుకుంది. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో 110వ ర్యాంక్‌కు పిడుగురాళ్ల పడిపోయింది. దీన్నిబట్టి పట్టణంలో పారిశుద్ధ్యం, డ్రెయిన్లు, రోడ్లు, మానవాభివృద్ధి ఎంత అధ్వానంగా ఉన్నాయో తెలుస్తుంది.

వసూళ్లు ఘనం.. సౌకర్యాలు శూన్యం

పిడుగురాళ్ల మున్సిపల్ కార్యాలయ పరిధిలోని 33 వార్డులలో ఇంటి పన్నులు, స్థలం పన్నులు పారిశుద్ధ్యానికి, మంచినీటి సరఫరాకు, లైబ్రరీ వంటి పన్నులు వసూళ్లు చేస్తున్నారు. ప్రజల నుంచి భారీ స్థాయిలో పన్నులు వసూలు చేస్తున్నారు కానీ అభివృద్ధిపై ఏమాత్రం అధికారులు దృష్టి నిలపడం లేదు. కూటమి నేతలకు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై, ప్రజలకు కావాల్సిన సౌకర్యాల కల్పనపై లేదని పట్టణ ప్రజలు బాహాటంగానే చెప్పుకొంటున్నారు.

ఏడాదికే ధమాల్..!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తుండటంతో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో వాటి పనితీరుపై మున్సిపాల్టీలకు ప్రభుత్వం ర్యాంక్‌లను ఇచ్చింది. ఈ ర్యాంక్‌లో పిడుగురాళ్ల మున్సిపాలిటీ పూర్తిగా వీక్ అయిపోయింది. ప్రభుత్వమే స్వయంగా సర్వే నిర్వహించి పిడుగురాళ్లకు 110వ ర్యాంక్‌ను ఇచ్చింది. మున్సిపాలిటీలో వీధి దీపాలు, మురుగు కాలువలు, తడి చెత్త, పొడి చెత్త సేకరణ, నీటి శుద్ధిలో సున్నా రేటింగ్.. ఆదాయం, రెవెన్యూ సేవల్లో మంచి మార్కులు రావడం గమనార్హం.

నాడు స్వర్ణయుగం..

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురజాల నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలతోపాటు పిడుగురాళ్ల మున్సిపాలిటీని కూడా అభివృద్ధి పథంలో నిలిచింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పిడుగురాళ్లకు రూ. 500 కోట్లతో 600 పడకల హాస్పటల్, వైద్య కళాశాలను తీసుకొని వచ్చారు. పట్టణంలో రూ.172 కోట్లతో హాస్పటల్ నిర్మాణం. రూ. 22. 3 కోట్లతో తాగునీరు అందించారు. పిడుగురాళ్ల పట్టణంలో కృష్ణా జలాలను పైపులైన్ ద్వారా అందించారు. సగానికిపైగా పట్టణ ప్రాంతంలో ప్రతి ఇంటికి కొళాయిలు అందించి కృష్ణా జలాలు అందేలా చేశారు. ప్రధానంగా పిడుగురాళ్ల ప్రధాన రహదారి ఐలాండ్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించి రానున్న వందేళ్లకు కూడా ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు ముందు చూపుతో విశాలమైన రోడ్లను నిర్మించారు. అలాగే నిరుపేదలకు సుమారు 9500 మందికి ఇళ్ల పట్టాలు మంజూరుతోపాటు సైడు కాలువల నిర్మించటం వంటి అభివృద్ధి పనులను చేపట్టారు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పిడుగురాళ్లలో చెప్పుకునేందుకు ఒక్క ప్రాజెక్టు కూడా లేకుండా పోయింది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మంజూరైన మురుగు శుద్ధీకరణ ప్రాజెక్టు ఒక్కటి మాత్రం నేడు నిర్మాణంలో ఉంది.



పిడుగురాళ్ల గాంధీనగర్‌లో పూడికతీయని మురుగు కాల్వ

కూటమి నాయకులు తలదించుకోవాలి



ప్రచారం తప్పితే అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం చేసింది శూన్యం. కూటమి నాయకులు గత వైఎస్సార్ సీపీ హయాంలో జరిగిన పనులను చూసి నేడు తలదించుకోవాల్సిందే. 2019 అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలబెట్టాం. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అదే పిడుగురాళ్ల మున్సిపాలిటీని అభివృద్ధి, పారిశుద్ధ్యంలో అధఃపాతాళానికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే, కూటమి నాయకులు తమ ప్రభుత్వమే ప్రకటించిన ర్యాంకుపై తలదించుకోవాల్సిందే.

– కాసు మహేష్‌రెడ్డి, గురజాల మాజీ ఎమ్మెల్యే

యథేచ్ఛగా మద్యం విక్రయాలు



అంజనీపురంలో గాంధీ జయంతి రోజున అమ్మకానికి సిద్ధంగా ఉంచి మద్యం సీసాలు

పిడుగురాళ్ల రూరల్: మహాత్ముడి జయంతి సందర్భంగా ప్రభుత్వం మద్యం విక్రయాలను, జంతువధను నిషేధించింది. కానీ అది పై మాటకేనని అక్టోబర్ 2న నిరూపితమైంది. పట్టణం, మండలంలోని మద్యం దుకాణాలు, బెల్టుషాపులు యథేచ్ఛగా మద్యం అమ్మకాలు జరిగాయి. అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. మండలంలోని అంజనీపురం(తుమ్మలచెరువుచెట్టు) మద్యం షాపుకి సీల్ వేసినా అక్కడే మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు చేశారు. బ్రహ్మణపల్లి గ్రామంలో షాపు ఎదురుగానే బెల్టు షాపులను ఏర్పాటు చేసి బేరాలను సాగించారు. జానపాడు గ్రామంలో ఐదు బెల్టు షాపు నందు మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా నిర్వహించారు. తుమ్మలచెరువు గ్రామంలో రెండు, గుత్తికొండ గ్రామంలో నాలుగు, జూలకల్లు గ్రామంలో మూడు, కోనంకి గ్రామంలో ఒకటి అమ్మకాలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్లల్లో మద్యం ఏరులై పారింది. షాపులకు సీల్ వేయముందే మందును గోదాలకు తరలించి అక్కడ నుంచి బెల్టుషాపులకు పంపించారు. అధికారులు తెలిసినా కూడా అటువైపు కన్నెత్తి చూడలేదు.



షాపు కౌంటర్‌లో మద్యం కొనుగోలు చేస్తున్న మద్యం ప్రియులు

భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

- కిటకిటలాడిన అమ్మవారి ఆలయాలు
- భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాల ఊరేగింపు

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం విజయదశమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు స్వర్ణ కవచ ధారణిదేవి అలంకారంలో, సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీమల్లిఖార్జున స్వామి దేవస్థానంలో అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రముఖ శైవక్షేత్రమైన సత్రశాల పుణ్యక్షేత్రంలో పూజలు, అభిషేకాలు నిర్వహించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. త్రిశక్తి పీఠంగా విరాజిల్లుతున్న పాలువాయి జంక్షన్ వద్ద వేంచేసిన శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో అమ్మవారు భక్తులకు విజయదుర్గాదేవిగా, రెంటచింతలలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. సత్రశాల దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గుండా వెంకట శివయ్య, శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, పాలువాయి జంక్షన్ కనకదుర్గమ్మ వారి దేవస్థానం చైర్మన్ యేచూరి సాంబశివరావు భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కారెంపూడిలో...

కారెంపూడి: దసరా పర్వదినాన గురువారం పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లి మహిషాసుర మర్దని దేవిగా భక్తుల పూజలందుకున్నారు. వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మనాయుడు ఆయుథం నృసింహకుంతం వెంట రాగా అమ్మవారి గ్రామోత్సవాన్ని రామాలయంలో రథాన్ని బోదు ప్రాంతం వరకు తీసుకెళ్లి బతుకమ్మ పూజలు నిర్వహించారు.

పిడుగురాళ్లలో..

పిడుగురాళ్ల: విజయదశమి వేడుకలు పిడుగురాళ్ల పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాలన్ని విద్యుత్ దీపాలతో కళకళలాడాయి.



దాచేపల్లి రెడ్ల బజారులో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

భక్తులు కనులపండువగా తిలకించారు. మండలంలోని అన్ని గ్రామాలలో కూడా దేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దసరా పండుగ నాడు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేసి పూజించారు.

మాచర్లలో..

మాచర్ల: దసరా నవరాత్రుల సందర్భంగా మాచర్లలోని అన్ని దేవాలయాలు కిటకిటలాడాయి. పట్టణంలోని ఆయా ఆలయాల్లో ఉదయం నుంచి రాత్రి 11గంటల వరకు భక్తుల కోలాహలం తగ్గలేదు. వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన 41 కిలోల లడ్డూ రూ. 76116లకు కొత్త ప్రసన్న వేలంలో దక్కించుకున్నారు. అధ్యక్షుడు భవనాశి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 41 ఏళ్ళలో ఎప్పుడూ ఇంత పెద్దమొత్తంలో పాట జరగలేదన్నారు. కోదండ



పిడుగురాళ్లలో అమ్మవారి ఊరేగింపు ముందు కోలాటం చేస్తున్న మహిళలు



వేలంలో లడ్డూను దక్కించుకున్న భక్తులు

భక్తులతో కిక్కిరిసాయి. పలు దేవాలయాల్లో దేవమూర్తు వేషధారణతో నృత్యాలు నిర్వహించారు. మహిళలు కోలాటాలు నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి: మండలంలోని వివిధ గ్రామాలలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్నీ గ్రామాలలో ఏర్పాటు చేసిన అమ్మవార్ల విగ్రహాల వద్ద దసరా పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున దేవాలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దాచేపల్లిలో..

దాచేపల్లి: దసరా పండుగ మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండుగ నేపథ్యంలో అమ్మవారి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. స్థానిక రెడ్ల బజారులో ఏర్పాటు చేసిన అమ్మవారిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళిధర్ రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అమ్మవారి చీరల వేలంలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి విగ్రహాన్ని ట్రాక్టర్ పై అలంకరణ చేసి గ్రామ పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగించిన తర్వాత కష్ణా నదిలో నిమజ్జనం చేశారు. నారాయణపురంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారిని భక్తులు దర్శించుకొని పూజలు చేశారు.

ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

మాచర్ల రూరల్: దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించిన శక్తి స్వరూపిణీ అమ్మవారి ఆశీస్సులు నియోజక వర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నట్లు వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని జమ్మలమడక, కంభంపాడు, కొప్పునూరు గ్రామాలలో అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు. అమ్మ ఆశీస్సులుంటే అన్నీ ఉన్నట్లేనని, ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం జమ్మలమడక గ్రామంలో గాయపడి చికిత్స పొందుతున్న దుర్గెంపూడి అరవింద్‌రెడ్డి పరామర్శించారు.



జమ్మలమడకలో అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న పీఆర్కే

కొప్పునూరులో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాసు శేఖర్‌రెడ్డిని పరామర్శించారు. నాయకులు పోతురెడ్డి కోటిరెడ్డి, బూడిద శ్రీనివాసరావు, గోపాల్‌రెడ్డి, గొబ్బూరి ఆదెయ్య, శ్రీనివాసరావు, కొండా శివరామయ్య తదితరులున్నారు.

పీఆర్కేకు శుభాకాంక్షల వెల్లువ

మాచర్ల: విజయదశమి పురస్కరించుకొని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు క్యాంపు కార్యాలయంలో అన్నీ మండలాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, వివిధ సంఘా నాయకులు భారీగా తరలివచ్చి ఆయనను సత్కరించి పూలమాలలు అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సైతం ప్రతి ఒక్కరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

పలువురికి పరామర్శ..

మాచర్ల/విజయపురిసౌత్: ఇటీవలికాలంలో అనారోగ్యంతో వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలను పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు. మాచర్ల మండలలోని బ్రహ్మనందపురం, విజయపురిసౌత్ ప్రాంతాలలో శుక్రవారం పర్యటించిన ఆయన ఆయా కుటుంబాలను పరామర్శ చేశారు. బ్రహ్మనందపురం తండాలో కరంటోత్ జబ్బార్‌ను కలిసి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకొన్నారు. అనంతరం విజయపురిసౌత్‌లోని మట్టపల్లి బ్రహ్మం తల్లి రాజ్యం, విజయపురిసౌత్‌కు చెందిన మట్టపల్లి సత్యం భార్య పద్మ, మహిళా మండల అధ్యక్షురాలు లాకా వెంకటరమణలను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల విజయపురిసౌత్‌కు చెందిన చీపూరి మల్లి, రాంప్రసాద్, పగిడిమర్రి ప్రభుకుమార్‌లు మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. వీరందరికీ ధైర్యం నింపి ఓదార్చారు. ఈ సందర్భంగా పలువురికి చేయూతనిందించారు.



బ్రహ్మనందపురం తండాలో కరంటోత్ జబ్బార్‌ను పరామర్శిస్తున్న పీఆర్కే

రెంటచింతల: రెంటచింతలకు చెందిన విశ్రాంతి హెచ్‌ఎం కొమ్మారెడ్డి చిన్నపురెడ్డిని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం అన్నారు.

స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేసిన చిన్నపురెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పీఆర్కే రెంటచింతలలోని మాస్టారు ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయం తెలుసుకుని ధైర్యం చెప్పారు. పీఆర్కే వెంట మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన నాయకులు నవులూరి చెన్నారెడ్డి, జిల్లా నాయకులు ఏరువ ప్రతాప్‌రెడ్డి, మాచర్ల నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ తదితరులున్నారు.

మహాత్ముడు ఆదర్శనీయుడు

మాచర్ల: అహింస ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ అందరికీ ఆదర్శనీయుడని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పార్టీ టౌన్ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు కాశయ్య, గోపవరపు నాగేశ్వరరావు, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి పోతిరెడ్డి కోటిరెడ్డి, కొత్తపల్లి నాగేశ్వరరావు, కొండలు, బూదాల మరియమ్మ, యువజన నాయకుడు కంభంపాటి అమర్, కౌన్సిలర్ సంతోష్, తదితరులున్నారు. కారెంపూడి:కారెంపూడి గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి జరిగింది. మహాత్ముని విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, ఘననివాళులర్పించారు.



గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వెల్దుర్తి: అనారోగ్యానికి గురై వివిధ హాస్పిటల్స్ చికిత్స పొందిన వారికి సీఎం చంద్రబాబునాయుడు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 61 మందికి రూ. 49.50లక్షలు మంజూరు చేశారు. వారందరికీ శుక్రవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.

యువత సన్మార్గంలో నడవాలి

దాచేపల్లి: యువత సన్మార్గంలో నడవాలని గుంటూరుకు చెందిన చిల్డ్రన్ మిషనరీ, చిన్నారి జ్వాల మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బ్రదర్ సుందర్ సింగ్ అన్నారు. మండలంలోని కేసానుపల్లి క్రీస్తు లూథరన్ దేవాలయంలో సండే స్కూల్ చిన్నారులకు, యువతకు ఒక్క రోజు రిట్రీట్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. స్థానిక సంఘ కాపరి గనుపల్లి శ్యామ్ ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య ప్రసంగికులుగా హాజరైన సాధు సుందర్ సింగ్ ప్రసగించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.



ఎంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రామ సభలు

కారెంపూడి: మండలంలోని చింతపల్లి, కారెంపూడి, వేపకంపల్లి, పెదకొదమగుండ్ల, చినకొదమగుండ్ల, ఇనుపరాజుపల్లె గ్రామాలలో గురువారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించారు. కారెంపూడిలో సర్పంచ్ సరస్వతీభాయి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. వేపకంపల్లిలో జరిగిన గ్రామ సభలో ఏపీఓ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ 2026–27 సంవత్సరంలో గ్రామంలో చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు తొలి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. తర్వాత రోజుల్లో ప్రత్యేక టీంలు చేపట్టాల్సిన పనులను గుర్తించేందుకు సర్వే చేస్తారన్నారు. ప్రజలు కూడా వారికి సహకరించి సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన పనుల వివరాలు తెలపాలని కోరారు. మిగతా గ్రామాల్లో కూడా సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహించారు. ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్డీ కసిన్యా నాయక్ గ్రామ సభలను పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

రెంటచింతల: రెంటచింతల గ్రామ శివార్లోని ఎర్రకాలువ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలైన ఘటన చోటు చేసుకుంది. రెంటచింతలకు చెందిన ఈదర వర్షిత్ రెడ్డి, మల్లయ్య ఇద్దరు ద్విచక్రవాహనంపై పాలువాయి జంక్షన్ నుంచి రెంటచింతలకు వస్తుండగా యూ టర్న్ వద్ద ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వారిద్దరికీ తీవ్ర గాయాలు కాగా.. వెంటనే రెంటచింతలలో ప్రథమ చికిత్స చేయించి పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No: 31/2017 in O.S.No: 111/2013

Between:-

[illegible] vs [illegible]

[illegible]

వేలం తేది: 16-10-2025.

[illegible] 28-10-2025

[illegible] అడ్వకేట్స్, గురజాల. సెల్: 9885035446

